క్లుప్తంగా

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



జనగామ: పట్టణంలోని బాణాపురం అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రత సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వ్రతంలో 30 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులు తొడుపునూరి ప్రసాద్, కందుకూరి నాగరాజ్, బిజ్జాల నవీన్, కాసం సురేష్, పబ్బ నాగయ్య ఉన్నారు.

నేడు మహాలక్ష్మి పథకం ప్రారంభం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని మండల కేంద్రంలో నేడు (ఆదివారం) ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం , అలాగే ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్య చికిత్స పెంపు కార్యక్రమాలు ప్రారంభించనున్నారని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రారంభ కార్యక్రమం మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆవరణలో ఉంటుందని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆట వస్తువుల పంపిణీ

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆట వస్తువులను అందించినట్లు పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల సమయంలో గ్రామానికి ప్రచారానికి వచ్చిన సందర్భంగా యువత ఓపెన్ జిమ్ కావాలని, అలాగే పిల్లలు ఆడుకునేందుకు ఆటవస్తువులు కావాలని కోరగా, ఇచ్చిన మాట ప్రకారం రూ.65 వేల విలువైన ఆట వస్తువులను అందించారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాకు సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పురపు సిద్దారెడ్డి, రామాంజనేయులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని కడవెండి, ధర్మాపురానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుడిగెల ఐలయ్య, నూకల నర్సయ్య మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ బీసీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్, సజ్జన్‌నాయక్, మహేందర్‌జీ, రవి, ఉప్పుల అనిల్, ప్రకాష్, సంగి కుమార్, ఆవుల వీరన్న, నిఖిల్, నూకల యాదయ్య . దొపాటి కొమురయ్య, వెంకన్న ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి వలసలు షురూ

దేవరుప్పుల: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆ పార్టీలోకి వలసలు షురూ అయ్యాయి. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, సీనియర్ నాయకుడు పరీదుల భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెండ్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో రంబోజీగూడేనికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలకు ఆకర్షితులమై చేరుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఇనుముల యాదగిరి. పెండ్లి శ్రీనివాస్, భాస్కర్. కొండయ్య. బాపు. శ్రీధర్. శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్

బచ్చన్నపేట: తమ్మడపల్లి సర్పంచ్ మేకల కవిత, రాజు దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. కాగా వారికి ప్రతాప్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. దేవరుప్పల గ్రామానికి చెందిన నూకల నర్సింహ (50) 25ఏళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామానికి వచ్చాడు. కుటుంబ సభ్యులతో కలిసి అదే గ్రామంలో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం తూప్రాన్‌పేటలోని జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు అర్ధరాత్రి మృతిచెందాడు. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చౌటుప్పల్ సీఐ ఎస్.దేవేందర్ తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణంపై హర్షం



జనగామ: 17వ వార్డులో సంబురాల్లో పాల్గొన్న మహిళలు



నర్మెట: ఉచిత బస్సు ప్రయాణ సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు



దేవరుప్పల: పెద్దమడూరులో..

దేవరుప్పుల: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీల్లో తొలుత సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలుపై మహిళలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు పెద్దమడూరు, సింగరాజుపల్లి తదితర గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ప్రయాణించే సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్, బోనగిరి నర్సింహ్మలు, పురుషోత్తం, ఉప్పలయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో సంబురాలు

జనగామ: పట్టణంలోని 17వ వార్డులో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలతో పాటు కాంగ్రెస్ అమలు చేసిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభించుకోవడాన్ని స్వాగతిస్తూ కౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాధవ్ ఆధ్వర్యంలో మహిళలు కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడ లలిత, రాణి, శ్రీదేవి, కృష్ణవేణి, విద్యావతి, శోభ, పుష్ప, మంజుల, స్వప్న, మాలతి, రేణుక, కలమ్మ, యాదమ్మ, యాకమ్మ, నీరజ, మల్లమ్మ పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభం..

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి) పథకాన్ని శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, గాదె మహేందర్‌రెడ్డి, పేర్ని ఉషా, విజయ మేరి, నీలం యువరాజ్, అశోక్, పృథ్వీ, ఇబ్రహీం పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్న ఇందిర

ఉచిత బస్సు ప్రయాణం

నర్మెట: కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి బాణసంచా పేల్చి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్టాండులో ప్రయాణానికి సిద్ధంగా ఉన్న మహిళలకు గులాబీ పూలు అందించి హ్యాప్పీ జర్నీ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్క చంద్రకళ, తీగుళ్ల ఆండాళు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, వేముల పద్మ, గొట్టె సమ్మక్క, సల్ల సరోజన పాల్గొన్నారు.



బచ్చన్నపేటలో బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి టౌన్: ఆర్టీసీలో బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు

బస్సులో ఉన్నతాధికారుల జర్నీ



జనగామ: మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో ఉచిత జర్నీ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉన్నతాధికారులు శనివారం మొదటి రోజు ప్రయాణం చేశారు. ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ కృష్ణప్రియ, పౌర సరఫరాల శాఖ అధికారి రోజారాణి, డీడబ్ల్యూఓ జయంతి, జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్నమహాలక్ష్మి టికెట్లతో ప్రయాణం చేసి, తమ అనుభూతిని పంచుకున్నారు.

బచ్చన్నపేట: మహిళలకు ఉచిత బస్సు సర్వీసును మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. వేణువందన పుష్ప, రాధ, బాలమణి, రజిత, విజయలక్ష్మి, బాలకిషన్‌గౌడ్, రమేష్, మహాత్మాచారి. సురేందర్‌రెడ్డి, స్వామి, బాల్‌రెడ్డి, నరేష్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని శనివారం ప్రారంభించడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఆచార్యులకు శిక్షణ



జనగామ: జిల్లా కేంద్రం బీరప్పగడ్డలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ (విద్యా భారతి కాన్సెప్ట్ స్కూల్) లో శనివారం జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని న్యూశాయంపేట, పరకాల, కమలాపూర్, మహదేవ్‌పూర్, ఖిలాషాపూర్, హనుమకొండకు చెందిన శ్రీ సరస్వతీ విద్యాలయాలకు చెందిన ఆచార్యులు హాజరయ్యారు. ఇందులో నర్సరీ నుంచి 2వ తరగతి పిల్లలకు ఎలా బోధించాలనే అంశంపై ఆచార్యులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు బాల్‌నర్సయ్య, శైక్షనిక్ ప్రముఖ్ కృష్ణమూర్తి, పాఠశాల కార్యదర్శి జైన రమేష్, ఉపాధ్యక్షుడు, కల్నల్, డాక్టర్ భిక్షపతి, పూర్వ విద్యార్థి, లయన్ ద్వారకా బజాజ్, రోహిన్ కుమార్, ఆచార్యులు సీహెచ్ క్రిష్ణవేణి, కొత్తపల్లి స్వప్న, జొన్న అర్చన, దివ్య, శ్రావణి, సమత, రజిత, దయాకర్, పృధ్వీరాజ్, జ్యోతి, స్వాతి, తదితరులు ఉన్నారు. కాగా, జైన రమేష్ ఆచార్యులకు బ్యాగులను అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలను శనివారం కాంగ్రెస్ నాయకులు కలిశారు. పాలకుర్తి నియోజకవర్గంలో చారిత్రాత్మక విజయం సాధించిన యశస్వినిరెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ నసీరుద్దీన్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, కడారి శివరాములు, మనోహర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు హైదరాబాద్ వెళ్లి వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కనకయ్య, ఎరుకలి సైదులు, నర్మెట్ట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం సోనియాకు బహుమతి



కొమ్మూరికి కేక్ తినిపిస్తున్న నాయకులు

జనగామ: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీకి భారీ విజయంతో ప్రజలు కానుకగా ఇచ్చారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఆర్టీసీ చౌరస్తాలో సోనియా బర్త్ డే వేడుకలను పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన కేక్‌కట్ చేశారు. అలాగే మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు ప్రారంభించామన్నారు. నాటి తెలంగాణ వీరుల బలిదానంతో చలించిన సోనియా గాంధీ, నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కంచ రాములు, ఎర్రమల్ల సుధాకర్, గోవర్దన్ రెడ్డి, చిర్ర సత్యనారాయణ రెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవి యాదవ్, లింగాల నర్సిరెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, లోకుంట్ల ప్రవీణ్, చెంచరపు బుచ్చిరెడ్డి, గంగం నర్సింహరెడ్డి, గంగర బోయిన మల్లేష్, రామగళ్ల అరుణ విజయ్ కుమార్, వంగాల కల్యాణి, ముస్త్యాల చందర్, గదాపాక రాంచందర్, జక్కుల అనిత వేణుమాధవ్, ఎండీ అన్వర్, ఆలేటి సిద్దిరాములు, మోటే శ్రీనివాస్, యాదగిరి, కాముని జయ, సుంకరి నిర్మలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీలో సంపత్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న అధికారులు, జెడ్పీటీసీలు

జనగామ: ఇటీవల గుండె పోటుతో మృతిచెందిన జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంతప్‌రెడ్డికి నివాళులర్పించారు. శనివారం జెడ్పీ కార్యాలయంలో సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీ సీఈఓ అనిల్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్య లక్ష్మి, జెడ్పీటీసీలు గుడి వంశీధర్ రెడ్డి, నిమ్మతి దీపిక, శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం చిల్పూర్ మండలం రాజవరంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరామర్శ

చిల్పూరు: ఇటీవల జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతి చెందాడు. కాగా మండలంలోని రాజవరంలో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కిషన్‌రెడ్డి, రాజయ్య, యాదవరెడ్డి, ఎల్లయ్య, రాజశఖర్, యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

మహిళా పక్షపాతి ప్రభుత్వం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఎన్నికల ముందు చేసిన హామీలను అమలు చేస్తూ మొదటగా మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సింగపురం ఇందిర కేక్ కట్ చేయగా పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా సోనియాగాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నూతనంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేపట్టిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసి సకలజనుల జీవితాల్లో వెలుగులు నింపిన సోనియాగాంధీకి నియోజకవర్గ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు మొదటి గ్యారంటీగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇందిర ఆర్టీసీ బస్సులో పార్టీ నాయకులు, మహిళలతో కలిసి రఘునాథపల్లి వరకు వెళ్లారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇందిర

శివునిపల్లిలో నీల రాములు ఆధ్వర్యంలో..

మండలంలోని శివునిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు ఆధ్వర్యంలో ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ మారపాక రవి కేక్ కట్ చేయగా పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాణసంచాలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రం యాదగిరి, నీల వెంకటేశ్వర్లు, మేకల మల్లేశం, చింత జ్యోత్స్న, గుర్రం సోమయ్య, నీల రాకేష్, షాకీర్, చిగురు విజయ్‌కుమార్, ఉపేందర్, ఉప్పలయ్య, కోల శ్రీనుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జనగామ: 12వ వార్డులో..



జనగామ: కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో..

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి బాణసంచాపేల్చి, కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాలుగున్నర కోట్ల ప్రజల అకాంక్షలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి జన్మదిన కానుకను ఇచ్చారని పలువురు అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. -సాక్షి నెట్‌వర్క్



జఫర్‌గఢ్: సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు



రఘునాథపల్లి: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



చిల్పూరు: కేక్ కట చేస్తున్న నాయకులు



కొడకండ్ల: బస్టాండ్ సెంటర్‌లో..



పాలకుర్తి టౌన్: రాజీవ్ చౌరస్తాలో..



దేవరుప్పల చౌరస్తాలో..



తరిగొప్పుల: కేక్ కట్ చేస్తున్న నాయకులు



బచ్చన్నపేట: శ్రీశైలంలో పూజచేసిన వెంకట్‌రెడ్డి

సోమనాథుని స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించాలి



వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ సందర్శనలో కవుల బృందం

పాలకుర్తి టౌన్: తెలుగు సాహిత్యంలో పాల్కూరికి సోమనాథుని స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించవల్సిన బాధ్యత నేటి తరం సాహితీవేత్తలకు ఉందని అనంత సాహితీవేదిక గౌరవ అధ్యక్షుడు నరసింహులు గుప్తా అన్నారు. ప్రముఖ సాహితీవేత్త, సోమనాథ సాహిత్య పురస్కార గ్రహీత దోరవేటి ఆధ్వర్యంలో అనంత సాహితీ సంస్థకు చెందిన 50 మంది కవుల బృందం శనివారం పాలకుర్తి, బమ్మెర, వల్మిడి, గూడూరు గ్రామాలను సందర్శించి పురాతన ఆనవాళ్లను నూతన కట్టడాలను పరిశీలించారు. సాహితీవేత్తల బృందానికి పాలకుర్తికి చెందిన సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శతావధాని మలగ అంజయ్య, వడిచర్ల సత్యం, మహమ్మద్ షరీఫ్, ఆకుల మల్లికార్జున్, చిగురాల్‌పల్లి ప్రసాద్,కమలేష్, బ్రహ్మం,తుల శ్రీనివాస్,అలివేను,డాక్టర సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కోతి ఉప్పలయ్య అనారోగ్యం బారినపడగా టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య శనివారం పరామర్శించారు. జనగామ శాసనసభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు అత్యంత సన్నిహితుడైన ఉప్పలయ్య అనారోగ్యం బారిన పడడంపట్ల విచారం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ కూర్నాల రవి, మాజీ ఉపసర్పంచ్ కన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, నాగేందర్, మాజీ ఎంపీపీ రాజు, ఎంపీటీసీ సిద్దుగౌడ్ ఎండీ మాజీద్ గురువయ్యగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమల్ల శ్రీనివాసు సొడ మహేష్, గోవవింద్ రెడ్డి, ఎండీ ఫయాజ్ ఉన్నారు.



ఉపాధి హామీకి ప్రత్యేక నిధులు కేటాయించాలి

చిల్పూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధిహామీ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పర్మనెంట్ ఉద్యోగులను నియమిస్తే కూలీల వలసను తగ్గించవచ్చని చిల్పూరు ఉపాధిహామీ ఏపీఓ, తెలంగాణ రాష్ట్ర ఏపీఓల అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా జేఏసీ చైర్మన్ మోహన్‌రావు మంత్రి దనసరి సీతక్కకు వినతి పత్రం అందజేశాడు. హైదరాబాదులో శనివారం పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే సీతక్కను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.

ముగిసిన తిరుమలనాథ పవిత్రోత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని తిరుమలనాథ స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఉత్సవాల్లో చివరిరోజున ఉదయం ఆరాధన, సేవాకాలం, శాత్తుమొరై, తీర్థప్రసాద గోష్టి పూజలతొనాటి తిరుమలనాథస్వామికి 108 కళశాలతో విశేష అభిషేక పూజలు చేశారు.

మధ్యాహ్నం మహాపూర్ణాహుతితోపాటు వేద పండితులకు సన్మాన కార్యక్రమాలను చేపట్టారు. కాగా, పవిత్రోత్సవ పూజలకు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కలకోట రామానుజచార్యులు, రంగాచార్యులు, శేషాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పూజకు హాజరైన ఏసీపీతో అర్చకులు, భక్తులు